GSTIN-NO:36FKPSI306PIZX
epaper:tmedia.net.in
# టి-మీడియా
సామాజికం... ప్రజల పక్షం
ఖమ్మం-భద్రాద్రి సూర్యాపేట
ఆదివారం , జులై 06, 2025 పేజీలు 3

## నానో యూరియాని వాడండి.



- ఎరువులపై అందోళన వద్దు.
- జిల్లా వ్యవసాయాధికారి దనసరి పుల్లయ్య

**టీ మీడియా,జులై5, సింగరేణి (కారేపల్లి):** మిర్చిపంట దిగుబడి తగ్గటం,రేటు హెచ్చుతగ్గులతో ఈ ఏడాది మిర్చి పంట విస్తీర్ణం తగ్గించి రైతులు ప్రత్యామ్నాయ పంటలు వేస్తున్నారని జిల్లావ్యవసాయాధికారి దనసరి పుల్లయ్య అన్నారు. శనివారం కారేపల్లి మండలంలో పంటలను పరిశీలన చేశారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ పత్తి పంటను జూన్ చివరి మాసం వరకు వేశారన్నారు. జిల్లాలో పత్తి విస్తీర్ణం సుమారు 2.50 లక్షల ఎకరాలు సాగు చేశారని తెలిపారు. మిర్చి పంట తగ్గించి పత్తి పంట సాగు పెరిగిందన్నారు. ఎరువులు అవసరాలకు మించి అందుబాటులో ఉన్నాయని, రైతులు ఎలాంటి అందోళన చెందాల్సిన అవసరం లేదన్నారు. గత నాల్గు ఏండ్లలో ఎరువుల అవసరాలను బేరిజూ వేసి ఎరువులను నిల్వ ఉంచటం జరిగిందన్నారు. రైల్వే లేక్ పాయింట్ ఖమ్మం నుండి పందిళ్లపల్లికి మార్చటం వలన మార్చి, ఏప్రిల్ మాసంలో యూరియాకు కొంత ఇబ్బంది వచ్చినా దానిని అధికమించామన్నారు. జూల్కె అవసరాలకు సరిపడ యూరియా అందుబాటు ఉందని, అగష్టు మాసం అవసరాలకు తగిన ఎరువులను దిగుమతి చేస్తున్నట్లు తెలిపారు. రైతులు సీజన్ మొత్తానికి సరిపడ ఎరువులను ఒకేసారి తీసుకోకుండా ప్రస్తుత అవసరాలకు సరిపడి మాత్రమే తీసుకోవాలని సూచించారు. యూరియాకు

మిగతా 3లో

# విద్యా సంస్థలలో మౌలిక వసతుల కల్పన

- జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి
- మరమ్మత్తులపై నివేదిక అందించాలి



**టీ మీడియా,జులై5,ఖమ్మం**

:రెసిడెన్షియల్ విద్యా సంస్థలలో చదువుకునే విద్యార్థులకు అవసరమైన మౌలిక వసతుల కల్పనకు చర్యలు తీసుకుంటున్నామని జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి అన్నారు.జిల్లా కలెక్టర్, ఖమ్మం నగరం దానవాయిగూడెంలో ఉన్న తెలంగాణ సోషల్ వెల్ఫేర్ రెసిడెన్షియల్ పాఠశాల, జూనియర్ కళాశాల, డాక్టర్ బీఆర్ అంబేద్కర్ సోషల్ వెల్ఫేర్ జూనియర్ కళాశాల (బాలికలు), కోయచిలక క్రాస్ రోడ్ లోని మైనారిటీ రెసిడెన్షియల్ పాఠశాల, కళాశాల, మహాత్మా జ్యోతిబా పూలే బాలికల గురుకుల పాఠశాలలను సందర్శించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి మాట్లాడుతూలి సోషల్ వెల్ఫేర్ గురుకులం లో కోటి యాభై లక్షల రూపాయలతో మంజూరు చేసిన అభివృద్ధి పనులు ప్రారంభించి, పూర్తి చేయాలన్నారు. ప్రహరీ గోడ నిర్మాణం, గురుకులంలోని వాటర్ ట్యాంక్ కు మిషన్ భగీరథ ద్వారా నీటి సరఫరాను అందించి నీటి సమస్య రాకుండా పరిష్కరించాలని కలెక్టర్ ఆదేశించారు.గురుకులంలోని డార్మెంటరీ, టాయిలెట్ బ్లాక్స్ పరిశీలించిన కలెక్టర్, విద్యార్థుల నమోదు వివరాలను అడిగి తెలుసుకున్నారు. గురుకులంలో చేపట్టాల్సిన మైనర్ మరమ్మత్తు పనులపై నివేదిక అందించాలని అధికారులను కలెక్టర్ ఆదేశించారు. డైనింగ్ హాల్ లో టేబుల్స్ ఏర్పాటుకు చర్యలు తీసుకుంటామని కలెక్టర్ తెలిపారు. క్రొత్త బస్టాండ్ వద్ద నున్న డాక్టర్ బి.ఆర్. అంబేద్కర్ సోషల్ వెల్ఫేర్ రెసిడెన్షియల్ జూనియర్ కళాశాల (బాలికలు)లో 10 లక్షల రూపాయలతో చేపట్టిన పనులను కలెక్టర్ పరిశీలించారు. విద్యార్థుల సంఖ్య ఆధారంగా అదనంగా రెండు డార్మెంటరీ బ్లాక్ ల ఏర్పాటు, పై అంతస్తులో మరో ఆరు రూమ్ లను నిర్మించేందుకు ప్రతిపాదనలు అందించాలని కలెక్టర్ తెలిపారు. ప్రభుత్వ రెసిడెన్షియల్ విద్యా సంస్థలో చదువుకొని ఐఐటీ, నీట్ వంటి జాతీయ స్థాయి పోటీ పరీక్షల్లో ఉత్తమమైన ఫలితాలు సాధిస్తున్నారని, మన జిల్లా నుంచి కూడా గొప్ప ఫలితాలు సాధించేలా విద్యార్థులను మోటివేట్ చేయాలని అన్నారు. అనంతరం కోయచలక క్రాస్ రోడ్డు వద్ద గలమైనారిటీ రెసిడెన్షియల్ పాఠశాలను సందర్శించి, విద్యార్థినులకు ప్రతి రోజూ కొంత సమయం చదువుకొనే విధంగా, కొంత సమయం క్రీడలకు కేటాయించాలని,

మిగతా 3లో




# కక్షిదారుల సంతృప్తే న్యాయవాదులకు సంతోషం కావాలి

- రిటైర్డ్ న్యాయమూర్తి జస్టిస్ బి.చంద్రకుమార్

**టీ మీడియా,జులై5,మధిర :**

కక్షిదారుల సంతృప్తే న్యాయవాదులకు సంతోషదాయకం కావాలని హైకోర్టు రిటైర్డ్ న్యాయమూర్తి జస్టిస్ బి.చంద్రకుమార్ అన్నారు. శనివారం మధిరలోని రీక్రియేషన్ క్లబ్‌లో ఇండియన్ అసోసియేషన్ ఆఫ్ లాయర్ (ఐ ఏ ఎల్) ఆధ్వర్యంలో న్యాయవాదుల శిక్షణా తరగతులను నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ఆయన ముఖ్య అతిథిగా హాజరై ఆర్ట్ ఆఫ్ క్రాస్ ఎగ్జామినేషన్ ఇన్ క్రిమినల్ కేసెస్, ప్రొఫెషనల్ ఎథిక్స్ అంశాలపై ఉపన్యసించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. ప్రస్తుతం న్యాయం కాస్లీగా మారిందని, సామాన్యుడు సుప్రీంకోర్టు మెట్లెక్కే పరిస్థితి లేదన్నారు. రాజ్యాంగంలోని సూత్రాలను శాసనసభలో చేసే చట్టాలు ఉల్లంగించినప్పుడు న్యాయ వ్యవస్థ తప్పక సమీక్ష చేయాల్సిందేనన్నారు. న్యాయ సమీక్ష అధికారం కోర్టులకు లేనప్పుడు న్యాయ వ్యవస్థ రూపం ప్రజాస్వామ్యంలో కనుమరుగై పోతుందన్నారు. గతంతో పోల్చితే ప్రస్తుతం యువతరం న్యాయవిద్యను చదివేందుకు ముందుకు రావడం హర్షించదగ్గ విషయమన్నారు. మానవ సంబంధాలు, విలువలు క్రమేణ దూరమవుతున్న ఈ రోజుల్లో న్యాయవాదులు ఉన్నత విలువలతో అందరికీ స్ఫూర్తి ఇవ్వాలన్నారు. న్యాయవాదులకు ప్రజా సంబంధాలు అవసరమన్నారు. పేదలు నివసించే ప్రాంతాలకు వెళ్లి వారికి న్యాయ పరిజ్ఞానాన్ని కల్పించాలని, కార్మికులకు వారి హక్కుల గురించి తెలియజేయాలన్నారు.తెలంగాణ స్టేట్ బార్ కౌన్సిల్ మెంబర్ దుస్స జనార్ధన్, సీనియర్ మామిడి హనుమంతరావు మాట్లాడుతూ.. నూతనంగా మారిన చట్టాలైన భారతీయ నాగరిక సురక్ష సంహిత %-% 2023, భారతీయ న్యాయ సంహిత %-% 2023 , భారతీయ సాక్ష్య అధికారనియం %-% 2023 చట్టాల

మిగతా 3లో

## అభివృద్ధి,సంక్షేమానికి మా ఎమ్మెల్యే కేరఫ్ అడ్రస్

**టీ.మీడియా.జులై5.చింతూరు:**



చింతూరు పార్టీ కార్యాలయం లో టీడీపీ నాయకులు విలేకరుల సమావేశం లో మాట్లాడుతూమాటలు కాదు మా పని "ప్రతి ఇంటికీ న్యాయం, ప్రతి కుటుంబానికి అభివృద్ధే లక్ష్యం!,ఇంటింటికీ సేవ ప్రతి హృదయంలో విశ్వాసం!",వాగ్దానాల నుంచి కార్యాచరణకు ఇదే మా ఎమ్మెల్యే శైలి అని పేర్కొన్నారు.సుపరిపాలనకు తొలి సంవత్సరం పూర్తి చేసుకుని రెండో సంవత్సరం అడుగులు వేస్తూ నియోజకవర్గంలో ఉన్న ప్రతి ఇంటికి, ప్రతి గడప కు వెళ్తూ సమస్య పరిష్కారం కోసం ప్రయత్నం చేస్తుంటే మా ఎమ్మెల్యే పై విమర్శల,? హామీలు ఇచ్చి ప్రజలను మోసం చేయడం తో మిమ్మల్ని ప్రతిపక్షంలో కూర్చోబెట్టారు, చంద్రబాబు నాయకత్వం మీద ప్రజలకు విశ్వాసం నమ్మకం ఉంది కాబట్టే అఖండ మెజార్టీని ఇచ్చారు, నియోజకవర్గంలో అభివృద్ధిని అడ్డుకోవడానికి సర్పంచులు ఎంపీటీసీలు, జడ్పీటీసీల తో మీరు చేస్తున్న కుటిల కుట్రను గౌరవ ఎమ్మెల్యే శ్రీమతి శిరీషదేవి విజయభాస్కర్ ఎత్తి చూపడాన్ని జీర్ణించుకోలేకపోతున్నారు, మీ హయాంలో ప్రజలు అధికారు లు భయభ్రాంతులకు లోనైతే నేడు ప్రజలు అధికారులు స్వేచ్ఛగా జీవిస్తున్నారు. లిఅమ్మవడి పేరుతో ఇంటిలో ఎంతమంది ఉంటే అంతమందికి ఇస్తామని మూడు సంవత్సరాలు మాత్రమే ఇచ్చి ఎగ్గొట్టిన చరిత్ర మీది,అది కుడా కుటుంభం లో ఒక్కరికి మాత్రమే ఇచ్చారు. మా ప్రభుత్వంలో మొదటి సంవత్సరం లోనే ఎంత మంది ఉంటే అంతమందికి తల్లికి వందనం పేరుతో ఇవ్వడంతో జిర్ణించుకోలేక మీ నాయకుడి దగా కోరు విధానం కు మద్దతిస్తూ నాయకుడు ముందు ఏదో చేశామని చెప్పుకోవడం కోసం పనిచేసే మా ఎమ్మెల్యే పై బురద జల్లడం మీకు తగునా? డోర్ డెలివరీ బాబుని

మిగతా 3లో

# కమ్యూనిస్టులను అంతం చేయడం ఎవరితరం కాదు

- ఎమ్మెల్యే కూనంనేని సాంబశివరావు

**టీ మీడియా,జులై5,కురవి:**

కమ్యూనిస్టులను అంతం చేయడం ఎవరితరం కాదని సీపీఐ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి, కొత్తగూడెం ఎమ్మెల్యే కూనంనేని సాంబశివరావు అన్నారు. కమ్యూనిస్టులను అంతం చేయడం అడాల్ఫ్ హిట్లర్ వల్లే కాలేదు.. అమిత్ షా నీ వల్ల అవుతుందా అని సవాలు విసిరారు. మహబూబాబాద్ జిల్లా సీపీఐ మహాసభల సందర్భంగా కురవి మండల కేంద్రంలో జరిగిన బహిరంగ సభలో ఆయన మాట్లాడుతూ.. కేంద్ర హెూంమంత్రి అమిత్ షా ఆపరేషన్ కగార్ పేరుతో అడవుల్లో ఉన్న కమ్యూనిస్టులను అంతం చేస్తానని చెప్పి నంబాల కేశవరావును హత్య చేశారని తెలిపారు. కేశవరావును హత్య చేస్తే కోటి మంది కమ్యూనిస్టులు పుడుతారని అన్నారు.అధికారం ఉన్నా లేకున్నా పేద ప్రజల కోసం కమ్యూనిస్టులు పోరాటం చేస్తారని కూనంనేని సాంబశివరావు వివరించారు. పదవులు ముఖ్యం కాదని, ప్రజలకు నష్టం చేస్తే కాంగ్రెస్ గతి కూడా అంతేనని విమర్శించారు. పొత్తులు రాజకీయ ఎత్తుగడల కోసమేనని, ప్రభుత్వాలు ప్రజలను విస్మరించినప్పుడు పోరాటం చేయడానికి సీపీఐ నాయకులు సిద్ధంగా ఉంటారని తెలిపారు. డిసెంబర్ 26న ఖమ్మంలో సీపీఐ వందేళ్ల పండుగ చేస్తున్నామని తెలిపారు. దేశవ్యాప్త సీపీఐ నేతలందరితో కలిసి వేడుకలను నిర్వహించనున్నట్లు పేర్కొన్నారు. మావోయిస్టులు మావాళ్లేనని, సీపీఎం, న్యూడెమోక్రసీ, ఎర్రజెండా పట్టుకున్న ప్రతి ఒక్కరు మా వాళ్లేనన్నారు. సీపీఐ 1951 వరకు సాయుధ పోరాటం చేసిందని, పరిస్థితులకు అనుగుణంగా ఆయుధాలను జమ్మిచెట్టు పై పెట్టడం జరిగిందన్నారు. ఎర్రజెండా పార్టీలన్ని ఒక్కటి కావాల్సిన అవసరం ఉందని, ఎర్రకోటపై ఎర్ర జెండా ఎగరాలన్నారు.



**ప్రజాపోరాటాలకు సిద్ధం కావాలి**

ఎన్నికల వరకే పొత్తులుంటాయని, ప్రజాసమస్యలను విస్మరిస్తే చూస్తూ ఊరుకోమని, ప్రజా పోరాటాలకు సిద్ధమవుతామని సీపీఐ రాష్ట్ర సహాయ కార్యదర్శి తక్కెళ్లపల్లి శ్రీనివాసరావు అన్నారు. మహబూబాబాద్ జిల్లా అభివృద్ధిని మరిచిపోతే ప్రజల చేతుల్లో భంగపాటు తప్పదన్నారు. బయ్యారం ఉక్కు పరిశ్రమ కోసం మరో ఉద్యమం చేపడుతామన్నారు. ప్రజల సమస్యలపై సీపీఐ పోరు చేస్తుందన్నారు.

# పొలాలకు రహదారి సౌకర్యం కల్పించాలి

**-రైతు సంఘం ఆధ్వర్యంలో నిరసన**

**-సంఘం జిల్లా కార్యదర్శి బొంతు రాంబాబు**

**టీ మీడియా,జులై5, వైరా:**
కోటి రూపాయలు విలువైన సాగు భూములు గ్రీన్ ఫీల్డ్ హైవే నిర్మాణం కోసం బలవంతం గా తీసుకున్న ప్రభుత్వం , రైతులు పంట పొలాల కు దారులు లేకుండా ,పంట కాలువలు లేకుండా అడ్డ గోడలు నిర్మాణం చేపట్టడం తగదు అని తెలంగాణ రైతు సంఘం జిల్లా కార్యదర్శి బొంతు రాంబాబు అన్నారు. శనివారం గండగలపాడు రైతులు గ్రీన్ ఫీల్డ్ హైవే రహదారి ప్రక్కన నుంచి తమ పంట పొలాల్లో కి రహదారి సౌకర్యం కల్పించాలి అని డిమాండ్ చేస్తూ హైవే వద్ద రైతులు నిరసన వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా తెలంగాణ రైతు సంఘం జిల్లా కార్యదర్శి బొంతు రాంబాబు మాట్లాడుతూ నేషనల్ హైవే అథారిటీ భూ సేకరణ సందర్భంగా రైతులు సౌకర్యాలకు అట్టకం లేకుండా అండర్ పాస్ లు, కాలువలు పై బ్రిడ్జి లు, డొంక రోడ్డు, పంట కాలువలు ధ్వంసం చేయకుండా అని జాగ్రత్తలు తీసుకుంటాం అని హామీ ఇచ్చారు అని గుర్తు చేశారు, రైతులు నుంచి ఒకొక్క ఎకరం కోట్ల రూపాయలు విలువ చేసే సాగు భూములు గ్రీన్ ఫీల్డ్ హైవే నిర్మాణం కోసం బలవంతం గా తీసుకున్న



ప్రభుత్వం రైతులు పంట పొలాల్లో కి సర్వీస్ రోడ్డు లేకుండా చేయడం వల్ల వందల ఎకరాల సాగు భూములు పడవు ఉండే అవకాశం ఉంటుంది అన్నారు, గ్రీన్ ఫీల్డ్ హైవే నిర్మాణంతో రెండు వైపులా రైతుల భూములు విభజన జరిగిందని ఒకవైపు దారి పూర్తిగా మూసుకో పోయి రైతులు ఇబ్బందులు పడుతున్నారు అని అందుకే సర్వీస్ రోడ్డు నిర్మాణం చేయాలని డిమాండ్ చేశారు, రైతులు సౌకర్యాలకు అట్టకం లేకుండా చూడాల్సిన బాధ్యత ప్రభుత్వంపై ఉందని అన్నారు, ఈ కార్యక్రమంలో తెలంగాణ రైతు సంఘం పట్టణ అధ్యక్షులు మల్లెంపాటి రామారావు, గ్రామ అధ్యక్షులు పుచ్చకాయల రామయ్య కార్యదర్శి కామినేని రవి, వ్యవసాయ కార్మిక సంఘం పట్టణ కార్యదర్శి గుమ్మా నరిసింహరావు,బాధిత రైతులు చిత్తూరు మురళి, బొల్లెపోగు శ్రీను,ఇమ్మడి వీరభద్రం, మచ్చా సత్యం, మచ్చా మణి, హరి వెంకటేశ్వరరావు, కొంగర సుధాకర్,గుంటుపల్లి మాధవరావు గుంటుపల్లి అప్పారావు, గోరంట్ల వెంకటేశ్వరావు, పల్లె బోయిన కృష్ణ బెజవాడ సంగయ్య, ఉపేందర్ ,నరేష్, వడ్లమూడి మధు, మాడపాటి రాజేష్ రైతులు పాల్గొన్నారు



## యస్.బి.ఐ.టి. లో ముగిసిన అకౌంటింగ్ సర్టిఫికేట్ కోర్సు తరగతులు

**టీ మీడియా,జులై5,%-%ఖమ్మం :**
ప్రపంచంలో అన్ని రంగాలు అకౌంటింగ్ తో ముడిపడియున్నాయని, యస్.బి.ఐ.టి. కళాశాల చైర్మన్ గుండాల కృష్ణ తెలిపారు. కళాశాలలోని ఎం.బి.ఎ. మొదటి సంవత్సరం విద్యార్థులకు గత ఐదు రోజులుగా నిర్వహిస్తున్న "ట్యాలీ విత్ జి.యస్.టి." శిక్షణా తరగతులు శనివారంతో ముగిసాయి. ఈ ముగింపు కార్యక్రమంలో ముఖ్య అతిథిగా పాల్గొన్న కృష్ణ విద్యార్థులను ఉద్దేశించి ప్రసంగిస్తూ కంప్యూటర్ సైన్స్ కు దీటుగా అకౌంటింగ్ రంగంలో ఉపాధి అవకాశాలు మెండుగా ఉన్నాయని అభిప్రాయపడ్డారు. ట్యాలీ వంటి సాఫ్ట్ వేర్ పై అవగాహన కలిగి ఉండటం ప్రతి మేనేజ్మెంట్ విద్యార్థికి అవసరమని తెలిపారు.తెలంగాణా అకాడమీ ఫర్ స్కిల్ అండ్ నాలెడ్జ్ (టాస్క్) వారి సహకారంతో నిర్వహించిన ఈ శిక్షణా తరగతులు విద్యార్థులకు అకౌంట్స్ పై ఆసక్తిని పెంపొందించాయని కళాశాల సెక్రటరీ అండ్ కరస్పాండెంట్ డా? జి. ధాత్రి తెలిపారు. విద్యార్థులకు ట్యాలీ సాఫ్ట్ వేర్ పై ల్యాబ్లో శిక్షణ అందించడం ద్వారా లెడ్జర్స్ ఎంట్రీ, కొత్త కంపెనీల అకౌంట్ల తయారిల పై ప్రాక్టికల్స్ తో అనుభవం సాధించారని తెలిపారు.జి.యస్.టి. వల్ల ఆర్థిక రంగంలో ఎన్నో మార్పులు సంభవించాయని మేనేజ్మెంట్ విద్యార్థులుగా మారిన అకౌంటింగ్ విధానాలపై అవగాహన తప్పని సరి అని, ఇటువంటి శిక్షణలు విద్యార్థులకు ఉపయోగకరంగా ఉంటాయని కళాశాల ప్రిన్సిపాల్ డా? జి. రాజ్ కుమార్ తెలిపారు. చివరి రోజు విద్యార్థులకు ఆన్ లైన్ ద్వారా పరీక్షను నిర్వహించి ఉత్తీర్ణులైన విద్యార్థులకు టాస్క్ ద్వారా సర్టిఫికేట్స్ అందిస్తామని తెలిపారు.ఈ కార్యక్రమంలో టాస్క్ ట్రైనర్ టి. రామకృష్ణ, కళాశాల అకడమిక్ డైరెక్టర్స్ గుండాల ప్రవీణ్ కుమార్, గంధం శ్రీనివాసరావు, డా? ఎ.వి.వి. శివ ప్రసాద్, డా? జె. రవీంద్రబాబు, డా? యన్. శ్రీనివాసరావు, ఎం.బి.ఎ. విభాగ అధిపతి డా? పి. రామకృష్ణ, టి.పి.ఒ. యన్. సవిత, కోఆర్డినేటర్ జి. ప్రభాకర్ పాల్గొన్నారు.

## మొహర్రం త్యాగానికి, స్ఫూర్తికి ప్రతీక

**మాజీ ఎంపీ నామ**



**టీ మీడియా,జులై5,%-%ఖమ్మం :**
మొహర్రం త్యాగానికి, స్ఫూర్తికి ప్రతీక అని బిఆర్ఎస్ మాజీ లోక్ పక్ష నేత, ఖమ్మం మాజీ ఎంపీ నామ నాగేశ్వరరావు పేర్కొన్నారు. విశ్వాసం, న్యాయం కోసం మహ్మద్ ప్రవక్త మనవడు హజ్రత్ ఇమామ్ హుస్సేన్ చేసిన బలిదానాన్ని గుర్తు చేసుకోవడమే మొహర్రం ప్రత్యేకత అని స్పష్టం చేశారు. మానవజాతిలో త్యాగం, శాంతి, న్యాయం వంటి ఆదర్శాలు మనలో ఎప్పటికీ స్ఫూర్తి నింపుతాయని తెలిపారు. మంచితనం, ధర్మబద్ధత, సేవా మార్గాన్ని గుర్తు చేసుకునే సందర్భమే మొహర్రం అని అభిప్రాయపడ్డారు. ఇమామ్ హుస్సేన్ లాంటి మహోన్నత వ్యక్తుల త్యాగాల నుంచి నేటి తరాలు నేర్చుకోవలసినవి ఎంతో ఉన్నాయని నామ పేర్కొన్నారు. ఈ రోజు త్యాగాన్ని మాత్రమే కాక, ఆ త్యాగం వెనుక ఉన్న విలువలను గుర్తు చేసుకుంటేనే నిజమైన అర్థం దక్కుతుందని అభిప్రాయపడ్డారు.

## అంగన్వాడీ టీచర్లను, వెలపర్లను రెగ్యులరైజ్ చేయాలి

**-సిడిపిఓ కి వినతి పత్రం**



**టీ మీడియా,జులై5, :మధిర:**
నాలుగు లేబర్ కోడ్లను వెంటనే రద్దు చేయాలని,23 కార్మిక చట్టాలను పునరుద్ధరించాలి, అంగన్వాడీలను కార్మిక చట్టాల పరిధిలోకి తేవాలి శనివారం ప్రాజెక్టు నాయకురాలు చావ పద్మా ఆధ్వర్యంలో ఐసిడిసి ఎల్డిసి వెంకటరమణకు పలు డిమాండ్లతో కూడిన వినతి పత్రాన్ని అందించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ పర్మినెంట్ పైన గుజరాత్ హైకోర్టు ఆదేశాలను, అంగన్వాడీ టీచర్లు మరియు హెల్పర్లకు గ్రాట్యుటీపైన సుప్రీంకోర్టు ఆదేశాలను తక్షణమే అమలు చేయాలి,అంగన్వాడీ టీచర్లు, హెల్పర్లను రెగ్యులరైజ్ చేయాలి, హెల్పర్లకు రూ.26,000/-లు మరియు టీచర్లకు రూ.32,000/-లు కనీస వేతనాలు చెల్లించాలి, నెలకు కనీస పెన్షన్ రూ.9,000/- లు ఇవ్వాలి,45వ మరియు 16వ ఎల్ఐసి యొక్క సిఫార్సుల ప్రకారం పెన్షన్, ఈఎస్ఐ , పిఎఫ్ మొదలైన సౌకర్యాలు కల్పించాలి, నూతన జాతీయ విద్యా విధానాన్ని ఉపసంహరించుకోవాలి డిమాండ్ చేశారు.

## ఇండ్ల నిర్మాణం చేపట్టేలా చూడాలి - ఎంపీడీఓ సురేందర్

**టీ మీడియా,జులై5,%-%కారేపల్లి :**



ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణ కమిటీ సభ్యులతో శనివారం కారేపల్లి ఎంపీడీఓ సురేందర్ ప్రత్యేక సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. ఇండ్లు మంజూరైన వారు వెంటనే ముగ్గులు పోసి నిర్మాణ పనులు ప్రారంభించేలా చూడాలన్నారు. కొత్తగా 390 ఇందిరమ్మ ఇండ్లకు సంబంధించిన ప్రణాళికను రూపొందించాలని కమిటీ సభ్యులకు సూచించారు. ఇవి కేవలం గిరిజనులకు మాత్రమేనని పేర్కొన్నారు. అదేవిధంగా ఇతర ఇందిరమ్మ ఇండ్ల లబ్ధిదారుల పెంపును త్వరితగతిన పూర్తి చేసి జాబితాను అందజేయాలని పేర్కొన్నారు.

## విలేఖరి కుటుంబాన్ని పరామర్శించిన మాజీ ఎమ్మెల్యే రాములు నాయక్

**టీ మీడియా,జులై5,సింగరేణి(కారేపల్లి):**



మండల పరిధిలోని గెట్ కారేపల్లి గ్రామానికి చెందిన ప్రజాజ్యోతి జర్నలిస్ట్ తేళ్ల శ్రీనివాస్, హెూంగార్డు నాగేశ్వరావు(టి.వి) లను వైరా మాజీ ఎమ్మెల్యే లావుడియా రాములు నాయక్ గారు పరామర్శించారు. ఇటీవల వారి తండ్రి తేళ్ల వెంకటేశ్వర్లు మరణించడంతో, కుటుంబ సభ్యులను, మాజీ ఎమ్మెల్యే శనివారం పరామర్శించారు. అంతకుముందు మండల సినియర్ నాయకులు తోటకూరి పిచ్చయ్య నివాసానికి వెళ్లి మర్యాదపూర్వకంగా కలిసి వారి యోగక్షేమాలు అడిగి తెలుసుకున్నారు. ఈకార్యక్రమంలో వైరా మాజీ ఆత్మ కమిటీ చైర్మన్ ముత్యాల సత్యనారాయణ, మాజీ వైస్ ఎంపీపీ రావూరి శ్రీనివాసరావు, మాజీ మండల ప్రధాన కార్యదర్శి అజ్మీర వీరన్న, మాజీ మార్కెట్ కమిటీ డైరెక్టర్ వాంకుడొత్ నరేష్, నాయకులు భూక్యా రాంకిషోర్,చెరుకూరి వెంకటయ్య, సాయాన్ని తిరుపతయ్య, జర్పుల ప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.

## పులసం మమత కుటుంబానికి బియ్యం వితరణ

**టీ మీడియా,జులై5,సింగరేణి(కారేపల్లి):**



మండల పరిధిలోని అప్పయిగూడెం పంచాయితీ మాజీ ఉపసర్పంచ్, కాంగ్రెస్ నాయకులు పులసం భద్రం సతీమణి పులసం మమత(42) ఇటీవల అనారోగ్యంతో మృతి చెందారు. విషయం తెలుసుకున్న వైరా మాజీ ఎమ్మెల్యే లావుడియా రాములు నాయక్ వారి కుటుంబానికి 50కేజీల బియ్యంను స్థానిక నాయకులు అజ్మీర వీరన్న చేతుల మీదుగా అందించారు. అదేవిధంగా వారి కుటుంబానికి అండగా ఉంటామని హామీ ఇచ్చారు. ఈకార్యక్రమంలో స్థానిక నాయకులు పులసం లక్ష్మయ్య, పులసం సంపత్, పులసం బాలకృష్ణ, వట్టం భద్రయ్య, నాలి నాగేందర్, జర్పుల ప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.


## ఆర్జేసీ విద్యార్థికి ర్యాంక్

**టీ మీడియా,జులై5, ఖమ్మం:**



కాకతీయ యూనివర్సిటీ విడుదల చేసిన డిగ్రీ ఫలితాల్లో ఖమ్మం ఆర్జేసి కళాశాల విద్యార్థి మానస ప్రతిభ కనబరిచి 8.62 సీజీపీఏ పాయింట్లతో బీకాం లో ఖమ్మం ఫస్ట్ సాధించినట్లు కళాశాల చైర్మన్ గుండాల కృష్ణ తెలిపారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తమ కళాశాల విద్యార్థులు గతంలో పలువురు వివిధ రంగాల్లో ఉన్నత మైన స్థితి లో స్థిర పడ్డారని తెలిపారు. అదేవిధంగా ఇంజనీరింగ్ విద్యార్థులకు దీటు గా క్యాంపస్ ప్లేస్ మెంట్ లలో విజయం సాధించి ఉద్యోగాలు సాధించడం గర్వకారణం అన్నారు. గతం లో కూడా బీకాం లో ఖమ్మం ఫస్ట్ సాధించినట్లు తెలిపారు.దీనికి తమ కళాశాల విద్యార్థులపై అధ్యాపకుల పర్యవేక్షనే కారణమని తెలిపారు. విద్యార్థులు వుత్తమ ఫలితాలు సాధించడానికి కృషి చేసిన అధ్యాపకులను ఆయన ఈ సందర్భంగా అభినందించారు. భవిష్యత్లో కూడా తమ విద్యార్థులు ఉన్నత శిఖరాలు అధిరోహించే లా యాజమాన్యం కార్యా చరణ రూపొందించిందని వివరించారు. అనంతరం మానస ను అభినందించారు.ఈ కార్యక్రమంలో కళాశాల ప్రిన్సిపల్ ఎ.లింగయ్య అధ్యాపకులు పాల్గొన్నారు..

## వీధి లైట్లు లేక పాము కాటుకి గురైన యువకుడు



**టీ మీడియా, జూలై 5, కొణిజర్ల:** మండల పరిధిలో నీ తనికెళ్ల గ్రామంలో వీధి లైట్లు లేక శనివారం రాత్రి కాట్ల నాగరాజు అనే యువకుడు పాము కాటుకు గురై ప్రభుత్వ హాస్పటల్లో చేరి ప్రాణాలతో బయటపడ్డాడు. బాధితుడు నాగరాజు తెలిపిన వివరాలు ప్రకారం తను ఇంటి బయట వీధిలో నిలుచొని అలా ఫోన్ మాట్లాడుతూ ఉండగా ఏదో కుట్టినట్లు అనిపించిందని సెల్ ఫోన్ లైట్ వేసుకొని చూడగా పాము కాటు అని గుర్తించి తిరిగి పామును చంపి వెంటనే చికిత్స నిమిత్తం ఖమ్మం ప్రభుత్వ హాస్పిటల్ కి వెళ్ళాడని తెలిపాడు . తాను నివసిస్తున్న వీధిలో రెండు స్తంభాలు ఉన్నాయి వాటికి సరిగా వీధిలైట్లు వెలిగపోవడంతో చీకటిగా ఉండటం వలన పామును గుర్తించలేకపోయానని,అదే వీధిలైట్లు ఉన్నట్లయితే పామును గుర్తించేవాడినని వాపోయినాడు.ఇప్పటికైనా ఆ వీధిలైట్లు తానే ఇప్పిస్తాను పంచాయతీ సిబ్బంది వాటిని అమర్చాలని స్థానిక వాట్సప్ గ్రూపులో సమాచారం పెట్టాడు. దీనిపై పలువురు స్పందిస్తూ తనకి ఏమైనా జరిగింది ఏమో అనిఏమో అని ఫోన్ చేయడంతో పెట్టిన మెసేజ్ తీసి తీసివేసినట్లు తెలిపారు. వెంటనే అధికారులు స్పందించి గ్రామాల్లో వీధిలైట్లు వేయాలని ప్రజల కోరుతున్నారు.

## ఆదానీ, అంబానీల అభివృద్ధిని దేశాభివృద్ధి గా చూపుతున్న మోడీ

**మోసపూరిత విధానాలపై చ్కైతన్యం కావాలి :బండారి రమేష్**

**టీ మీడియా,జులై05, సింగరేణి (కారేపల్లి) :**




ప్రధాని మోడీ కార్పొరేట్ మిత్రుల్కైన అదాని, అంబానీల అభివృద్ధిని దేశాభివృద్ధిగా బీజేపీ చూపుతుందని సీపీఐ(ఎం) జిల్లా కమిటీ సభ్యులు బండారి రమేష్ విమర్శించారు. శనివారం కారేపల్లి మండలం గాంధీనగర్లో సీపీఐ(ఎం) రాజకీయ శిక్షణ తరగుతులు ప్రారంభమైనాయి. ఈకార్యక్రమంలో పాల్గొని ప్రసంగిస్తూ దేశంలో నయాపాసిస్టు విధానాలను అవలంభిస్తూ దేశాన్ని బీజేపీ ప్రమాద అంచులోకి తీసుకవెళ్తుందన్నారు. ఒక వైపు మతోన్మాదం మరోవైపు కార్పొరేట్ శక్తులకు ప్రోత్సహం, సామాన్యుల విస్మరణ, కుల,మత, ప్రాంతీయ విద్వేషాలతో మోడీ పాలన సాగిస్తున్నారని విమర్శించారు. ప్రయివేటీకరణను పెంచి పోషించటంతో ప్రజల కొనుగోలు శక్తి పడిపోయిందన్నారు. పెరిగిన ధరలతో సామాన్యుల జీవన ప్రమాణం దెబ్బతింటుందన్నారు. దేశంలో ఉద్యోగ, ఉపాధి అవకాశాలు సన్నగిల్లాయని, యువత నిరుత్సహంతో పెడద్రోరణి పడుతున్నారన్నారు. రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం ఇచ్చిన హామీలు అమలు చేయకుండా దాటవేత, అసంపూర్తి పనులు చేస్తుందన్నారు. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు ఎన్నికల్లో ఇచ్చిన హామీల అమలుకై సీపీఐ(ఎం) ప్రజలను ఐక్యపరచి ప్రజా పోరాటాలను ఉధృతం చేయాలని ఆయన పిలుపునిచ్చారు. ఈ శిక్షణ తరగతులకు ప్రిన్సిపాల్గా కే నరేంద్ర వ్యవహరించగా ప్రారంభ సూచికంగా పార్టీ పతాకాన్ని సీనియర్ నాయకులు కేశగాని రామ్మూర్తి ఎగరవేశారు. ఈ కార్యక్రమంలో పార్టీ జిల్లా కమిటీ సభ్యులు కొండబోయిన నాగేశ్వరరావు, మెరుగు సత్యనారాయణ, మండల నాయకులు వజ్జా రామారావు, భానోత్ బన్సీలాల్, కొండబోయిన ఉమావతి, కేశగాని ఉపేందర్, రేగళ్ల మంగయ్య, యనమనగండ్ల రవి, అజ్మీర శోభన్, ఎండి ఇస్మాయిల్, వల్లబోయిన కొండలరావు, భూక్య లక్ష్మణ, పోతర్ల నాగేశ్వరరావు, ఈసం సలీం, భాగం వెంకటప్పారావు, తలారి దేవప్రకాష్, కరపటి సీతారాములు తదితరులు పాల్గొన్నారు.

## ట్రిపుల్ ఐటీలో ప్రభుత్వం పాఠశాలల బాలికలు ప్రవేశం



**టీ మీడియా,జులై5,అశ్వారావుపేట:"**
ఎద్ద చదువులు గా భావించే సాంకేతిక సమాచారం విద్యను అందించే విశ్వవిద్యాలయం లో ఉన్నత విద్యను చదివేందుకు అశ్వారావుపేట పేద విద్యార్థులు కొందరు ఎంపికయ్యారు. ఆర్జీయూకేటీ %-% ట్రిపుల్ ఐటీ(రాజీవ్ గాంధీ యూనివర్సిటీ ఆఫ్ నాలెడ్జ్ టెక్నాలజీస్ %-% ఇండియన్ ఇన్స్టిట్యూట్ ఇన్ఫర్మేషన్ టెక్నాలజీస్) తెలంగాణ, నిర్మల్ జిల్లాలోని బాసర రాష్ట్ర విశ్వవిద్యాలయం శుక్రవారం ప్రకటించిన అర్హుల జాబితాలో మండలానికి చెందిన పలు ప్రభుత్వ పాఠశాలల విద్యార్థులు కు చోటు దక్కింది.అశ్వారావుపేట మండలం లోని నాలుగు జిల్లా పరిషత్ పాఠశాలలో విద్యను అభ్యసించిన పదో తరగతిలో ఉత్తీర్ణత పొందిన పది మంది బాలికలు అక్కడ సీట్ లు సాధించారు.అధునాతన సాంకేతిక సమాచారం విద్యను బోధించే అత్యంత ప్రాముఖ్యత గల ఈ విశ్వవిద్యాలయం లో వివిధ సాంకేతిక కార్యక్రమాలలో అండర్ గ్రాడ్యుయేట్,పోస్ట్ గ్రాడ్యుయేట్ డిగ్రీల ను అందించే ఈ కళాశాలలో గ్రామీణ ప్రాంతాలకు చెందిన విద్యార్థినులు ఎంపిక అవడం పట్ల సర్వత్రా హర్షం వ్యక్తం అవుతోందితెలంగాణలోని ప్రతిభావంతులైన గ్రామీణ యువత విద్యా అవసరాలను తీర్చడం ఈ విశ్వవిద్యాలయం ఆశయం. విద్యతో పాటు, ఈ సంస్థ అదనపు విద్యా కార్యకలాపాలను విద్యలో తప్పనిసరి భాగంగా బోధిస్తుంది.కళలు, గాత్రసంగీతం,కూచిపూడి నృత్యం, యోగా వంటి వివిధ అదనపు విద్యా కార్యకలాపాలను నిర్వహిస్తుంది. భారత దేశంలోని శాస్త్రీయ కళారూపాలను పాఠ్యాంశాల్లో చేర్చాలనే చొరవను రూపొందించారు. అంతః ప్రజ్ఞ, ప్రతి సంవత్సరం జాతీయ స్థాయి సాంకేతిక %-% సాంస్కృతిక ఉత్సవాన్ని ఈ కళాశాలలో నిర్వహిస్తారు.ఇంత విశిష్ట విశ్వవిద్యాలయంలో అశ్వారావుపేట బాలికలు అడుగిడుతున్నారు. అశ్వారావుపేట బాలురు పాఠశాలలో చదివిన శాంతి, శైలజ, ఊహా, అఖిల, కీర్తి శ్రీ, విజయ లక్ష్మిలు, అశ్వారావుపేట బాలికల పాఠశాలలో చదివిన కే.శ్రావణి, షేక్ యాస్మిన్ లు, మామిళ్ళవారిగూడెం పాఠశాల విద్యార్థిని ఏ.రవళి, గుమ్మడి వల్లి పాఠశాల విద్యార్థిని డి.చందన లు బాసరలో సీట్ లు సాధించారు. బాసర ట్రిపుల్ ఐటీ లో సీట్ సాధించిన విద్యార్థులు మొత్తం బాలికలే కావడం, అందరు రోజువారీ వ్యవసాయ కూలీ, మధ్యతరగతి కుటుంబాల విద్యార్థులే కావడం గమనార్హం. ఈ విద్యార్థులను ఎంఈఓ ప్రసాదరావు,ఆయా పాఠశాలల ప్రధానోపాధ్యాయులు పి.హరిత, ఎన్.కొండలరావు, తాళ్ళపాటి వీరేశ్వరరావు, ఉపాధ్యాయులు నరసింహారావు, కిశోర్ బాబు లు అభినందించారు.



## మంత్రి తనయుడి ఔదార్యం

### తల్లిదండ్రులు లేని పిల్లలకు ఆర్థిక సాయం

**టి మీడియా, జులై 5, పినపాక ప్రతినిధి:**
రాష్ట్ర పంచాయతీరాజ్, మహిళా శిశు సంక్షేమ శాఖామంత్రి ధనసరి అనసూయ ( సీతక్క ) తనయుడు కుంజా సూర్య తల్లిదండ్రులు లేని పిల్లలకు పదివేల రూపాయలు ఆర్థిక సాయం అందజేసి తన ఔదార్యాన్ని చాటుకున్నాడు. వివరాల్లోకెళితే, బూర్గంపాడు మండలం పినపాక పట్టి నగర్ లో తల్లిదండ్రులు లేని పిల్లలు రెంటాల అరుణ్, రెంటాల ఆద్య చదువుల కొరకు శనివారం పదివేల రూపాయలు అందజేశారు. ఈ సందర్భంగా పిల్లల బంధువులు సూర్యకు కృతజ్ఞతలు తెలిపారు.

## పగిడేరులో సింగరేణి వైద్య శిబిరం

**టి మీడియా, జులై 5,పినపాక ప్రతినిధి:**
సింగరేణి సేవా సమితి, సింగరేణి వైద్య విభాగం ఆధ్వర్యంలో శనివారం మణుగూరు మండల పరిధిలోని పగిడేరు ఎస్టీ కాలనీలో ఉచిత వైద్య శిబిరం నిర్వహించారు. ఈ శిబిరంలో 76 మంది గ్రామస్తులు, వృద్ధులు, మహిళలు, పాఠశాల విద్యార్థులకు పరీక్షలు నిర్వహించి మందులు పంపిణీ చేశారు. బిపి, షుగర్ వ్యాధిగ్రస్తులకు రోగ నియంత్రణ మందులు ఉచితంగా పంపిణీ చేశారు. ఈ సందర్భంగా గ్రామస్తులకు వ్యక్తిగత, పరిసరాల పరిశుభ్రత పై వైద్య బృందం అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో సింగరేణి హాస్పిటల్ మెడికల్ సూపరింటెండెంట్ డాక్టర్ బెనర్జీ, స్టాఫ్ నర్స్ రమ్యశ్రీ, ఆయా సౌజన్య, డ్రైవర్ ఉదయ్ పాల్గొన్నారు.



# వసతుల లేమితో ప్రజలకు అందని వైద్యం

**-కారేపల్లి పీహెచ్సీని సీహెచ్సీగా మార్చాలి-ఐద్వా**

**టీ మీడియా,జులై5,సింగరేణి(కారేపల్లి):** కారేపల్లి ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో అరకొర వసతులతో పేదలకు సరైన వైద్యం అందటం లేదని ఐద్వా జిల్లా అధ్యక్షురాలు మెరుగు రమణ, మండల కార్యదర్శి కొండబోయిన ఉమావతి ఆవేదన వ్యక్తం చేశారు. శనివారం ఐద్వా ఆద్వర్యంలో కారేపల్లి పీహెచ్సీలో వసతులపై సర్వే నిర్వహించారు. పీహెచ్సీలో అందుతున్న సేవలు, మందులు వివరాలను సేకరించారు. ఈసందర్భంగా వారు మాట్లాడుతూ 60 వేల జనాభా ఉన్న ఏజెన్సీ మండలంలోని పల్లె దావాఖానాలో వైద్యుల కొరత, మందుల కొరత పీడిస్తుందన్నారు. రోగనిర్ధారణ పరీక్షల టెస్టుల ల్యాబ్ అన్ని జబ్బులకు మందులు అందుబాటులో ఉంచాలన్నారు. రోజుకు 200 మంది ఆవుట్ పేషంట్లు వస్తున్న కారేపల్లి పీహెచ్సీని కమ్యూనిటీ హెల్త్ సెంటర్ గా మార్చి 50 పడకలతో 24 గంటల వైద్య సేవలు అందించాలని, మహిళ వైద్యురాలను నియమించాలి వారు డిమాండ్ చేశారు. ఏజెన్సీ ప్రాంతమైన మాణిక్యారం, చీమలపాడు ప్రాంతంలో ప్రాథమిక ఆరోగ్య కేంద్రాలు ఏర్పాటు చేసి మారుమూల గ్రామీణ ప్రాంతంలో వైద్య సేవలు అందించాలన్నారు. సీజన్ వ్యాధులు ప్రబలకుండా గ్రామాల్లో వైద్యశిబిరాలు ఏర్పాటు చేయాలన్నారు. కారేపల్లి పీహెచ్సీలో మంచినీరు, మౌలిక సౌకర్యాలు ఏర్పాటు చేయాలన్నారు. ఐద్వా సర్వేలో వెలుగులోకి వచ్చిన సమస్యల పరిష్కారం కోసం ఆందోళన చేయబోతున్నట్లు తెలిపారు, ఈకార్యక్రమంలో ఐద్వా



నాయకురాళ్లు జూపల్లి లక్ష్మి, కేశగాని నీలిమ, పాయం వరలక్ష్మి, గురవమ్మ. సరోజిని, రమాదేవి తదితరులు పాల్గొన్నారు.

## ప్రజల్లో నమ్మకం పొందడానికి సివిక్ యాక్షన్



**-కమాండెంట్ పార్థసారథి..**

**టీ.మీడియా,జూలై6,చింతూరు:**
గ్రామీణ ప్రాంత ప్రజల చిన్న చిన్న అవసరాలు తీరుస్తూ వారి బాగోగు లను చూడ్డానికి, అలాగే వారికి అవసరమైన వస్తువులను అందించడానికి, ప్రాథమిక ఆరోగ్య ఔషధాలను అందిస్తూ తద్వారా వారి జీవన ప్రమాణాలను మెరుగుపరుస్తూ వారి అభిమానాన్ని నమ్మకాన్ని గెలవడం ఈ కార్యక్రమం యొక్క ముఖ్య ఉద్దేశం అని సిఆర్పిఎఫ్ 219 కమాండెంట్ పార్థసారథి అన్నారు. అదే విధంగా పోలీసులంటే భయం పోవడానికి, పోలీసులతో కలిసి మెలిసి ఉండటానికి, ప్రజలకు ప్రభుత్వానికి మధ్య వారధిగా చేయడానికి, సివిక్ యాక్షన్ కార్యక్రమం ప్రభుత్వం ద్వారా నిర్వహించామని పేర్కొన్నారు. చత్తీస్‌గఢ్ రాష్ట్రంలోని సుకుమా జిల్లా, కుంట మండలం, ఎట్టగట్ట గ్రామంలో సిఆర్పిఎఫ్ 219 బెటాలియన్ కమాండెంట్ పార్థసారథి ఘోష్, అసిస్టెంట్ కమాండెంట్ లలిత్ఆదిత్య ఆధ్వర్యం లో సివిక్ యాక్షన్ గ్రామస్తులతో నిర్వహించారు. ఈ కార్యక్రమంలో రైతులకు, రేడియోలు, వ్యవసాయ సామాగ్రి, టార్చ్ లైట్లు, పంచెలు, వృద్ధులకు, మహిళలకు రగ్గులు, దుప్పట్లు, విద్యార్థులకు బాగులు, ప్లేట్లు, గ్లాసులు పంపిణీ చేశారు. గ్రామస్తులతో సహపంక్తి భోజనాలు చేశారు. ఈ కార్యక్రమంలో ముకుర్ తోంగ్, ఎట్టగట్ట, గేరపాడ గ్రామస్తులు, సిఆర్పిఎఫ్ సిబ్బంది పాల్గొన్నారు.

## నానో యూరియాని వాడండి.

ప్రత్యామ్నాయంగా నానో యూరియా వాడాలని రైతులకు సూచించారు. నానో యూరియా, డీఏపీతో ఎరువు వృధాకాకుండా మొక్కలకు సరిపడ అందుతుందన్నారు. దీంతో రైతుకు పెట్టుబడి తగ్గటంతో పాటు పంటకు,భూములకు మంచిదన్నారు. ఎరువులను ఎంఆర్పీ ధరలకు మించి అమ్మినా, బ్లాక్ చేసిన చర్యలు ఉంటాయని హెచ్చరించారు. డీఏవో వెంట ఏవో బీ.అశోక్‌కుమార్, ఏఈవో బీ.నరేష్,సొసైటీ డైరక్టర్ కొత్తూరి రామారావు, రైతులు సురపు రెడ్డి శ్రీనివాసరెడ్డి,కేతిమల్ల రాము, గూగులోతు మోహన్, భాగం నాగేశ్వరావు,తోకల సతీష్ తదితరులు పాల్గన్నారు.

## విద్యా సంస్థలలో

మంచి పౌష్టికాహారం తీసుకోవాలని అన్నారు. మనం బాగా చదువుకుంటే చాలా అవకాశాలు మనకు ఎదురు చూస్తాయని, ఉన్నత స్థాయికి చేరుకోవచ్చని అన్నారు.మైనార్టీ రెసిడెన్షియల్ విద్యా సంస్థల వద్ద ఉన్న కోతుల సమస్య పరిష్కారానికి చర్యలు తీసుకుంటామని,ఈ పర్యటనలో జిల్లా కలెక్టర్ వెంట సోషల్ వెల్ఫేర్ జోనల్ అధికారి స్వరూపా రాణి, జిల్లా మైనారిటీ సంక్షేమ అధికారి డా. పురందర్, ప్రిన్సిపాళ్లు విజయదుర్గా, శైలజ, రాజ్యలక్ష్మి, ఆర్ఎల్సి అరుణకుమారి, ఉపాధ్యాయులు, అధికారులు, పాల్గొన్నారు.

## కక్షిదారుల సంతృప్తే

వలన నేరస్తులు తప్పించుకునే అవకాశం లేదన్నారు. శిక్షణా తరగతుల ప్రారంభానికి ముందు మధిర ప్రిన్సిపల్ జూనియర్ సివిల్ జడ్జి వేముల దీప్తిని ఐఏఎల్ జిల్లా కౌన్సిల్ ఆధ్వర్యంలో సన్మానించారు.ఈ కార్యక్రమంలో ఐఏఎల్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి వై.ఉదయ భాస్కర్, సహాయ కార్యదర్శి పి.పట్టాభి, సీనియర్ నాయకులు వాసిరెడ్డి వెంకటేశ్వరావు, ఐఏఎల్ ఖమ్మం జిల్లా అధ్యక్ష కార్యదర్శులు షేక్ లతీఫ్, ఓరుగంటి శేషగిరిరావు, కొత్తగూడెం జిల్లా కార్యదర్శి భాగం మాధవరావు, జిల్లా గౌరవాధ్యక్షుడు పారుపల్లి అమర్‌చంద్, రాష్ట్ర నాయకులు కోటం రాజు, మునిగడప వెంకటేశ్వర్లు, ఖమ్మం బార్ కౌన్సిల్ వైస్ ప్రెసిడెంట్ శాంత కుమారి, ఐఏఎల్ జిల్లా ఉపాధ్యక్షుడు తెల్లప్రోలు వెంకటరావు, కావూరి రమేశ్, షేక్ ఇమావళి, నెల్లూరి రవికుమార్, గంధం శ్రీనివాసరావు, మహిళా కార్యదర్శులు షేక్ నస్రీన్, అరుణ, మధిర బార్ అసోసియేషన్ అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు బోజెండ్ల పుల్లారావు, జింకల రమేశ్, ఐఏఎల్ ఖమ్మం పట్టణ అధ్యక్ష, కార్యదర్శులు లక్ష్మీనారాయణ, ఈ.సతీశ్, కార్యవర్గ సభ్యులు తోట రామాంజనేయులు, ఉప్పిశెట్టి సునీల్ పాల్గొన్నారు.

## అభివృద్ధి,సంక్షేమానికి మా ఎమ్మెల్యే కేరఫ్ అడ్రస్

మిమ్మల్ని ప్రజలు చిత్కరించారు ఆ సంగతిని పక్క పెట్టి కార్యకర్తలు జారిపోతుంటే వారిని కాపాడకోవడం కోసం పనిచేసే ప్రజల్లో ఉండే మా శిరీషమ్మ పై దిగజారుడు ఆరోపణ చేస్తే ప్రజలు ఊరుకునే పరిస్థితి లేదు, ప్రజలు మిమ్మల్ని కనీస ప్రతిపక్ష హొదా కూడా ఇవ్వలేదు అది గుర్తుంచుకొని నియోజకవర్గంలో రాజకీయాలు చేయడం నేర్చుకోండి ప్రజల మద్దతు తెలుగుదేశం కే..ఉంది అని తెలియజేసారు.ఈ సమావేశం లో మండల అధ్యక్షుడు ఇల్లా చిన్న రెడ్డి, మండల కార్యదర్శి మల్లెల వెంకటేశ్వరావు, నాయకులు సయ్యద్ ఆసిఫ్, ఓబిలేనేని నర్సింహారావు, గడ్డం సురేష్ చౌదరి,శీలం తమ్మయ్య,ముత్యాల శ్రీరామ్మూర్తి, పొదిలి రామారావు, కారం సత్యవతి, సోడి రాములమ్మ,బొగ్గా నాగ లక్ష్మి,కారం అచ్చమ్మ తదితరులు పాల్గున్నారు.



## ప్రభుత్వ ఆసుపత్రి డవలప్మెంట్ కమిటీ సందర్శన.

**టీ.మీడియా,జూలై5.చింతూరు:**అల్లూరి సీతారామరాజు జిల్లా చింతూరు మండలంలో చింతూరు ప్రభుత్వ ఆసుపత్రిలో డెవలప్మెంట్ కమిటీ మెంబర్స్ శీలం తమ్మయ్య, కారం సత్యవతి ఆకస్మాత్తుగా సందర్శించడం జరిగింది. ఆస్పత్రి సూపర్నెంట్ డా. కోటి రెడ్డి ని కలిసి ఆస్పత్రిలో వస్తున్నటువంటి పేషంట్ల గురించి, వివరాలు తెలుసుకోవడం జరిగింది. చింతూరు ప్రభుత్వాసుపత్రి లో ఆంధ్రప్రదేశ్ రాష్ట్రం బోర్డర్ లో ఉన్నటువంటి చత్తీస్గడ్, ఒరిస్సా నుండి కూడా పేషంటు వస్తున్నార న్నారు. ఎటపాక, కూనవరం, విఆర్ పురం, చింతూరు నుండి సీజనల్ రోగాల బారీన పడి ప్రభుత్వ ఆసుపత్రికి వస్తున్నార న్నారు. చింతూరు ప్రభుత్వ ఆసుపత్రి 50 పడకల ఆసుపత్రి, కానీ రోజుకి సుమారు 80 నుంచి 90 మంది పేషెంట్లు వస్తున్నారు. బెడ్స్ సరిపోకపోతే సూపర్నెంట్ డాక్టర్ కోటి రెడ్డి ఐటీడీఏ పిఓ దృష్టికి తీసుకెళ్లి 20 బెడ్స్ ను కొనడం జరిగిందన్నా రు. పేషంట్లకు బెడ్లు సరిపోకపోతే వరండాలో బెడ్లుపెట్టి కార్పొరేట్ ఆసుపత్రికి దీటుగా ప్రభుత్వ ఆసుపత్రిలో ట్రీట్మెంట్ జరుగుతున్నాయని తెలిపారు . అయితే ఆసుపత్రిలో డాక్టర్ల కొరత కూడా ఉన్నది. 11 మంది డాక్టర్లు ఉండాలి, కానీ 5గురు డాక్టర్లు మాత్రమే ఉన్నారన్నారు రు. 1. పిల్లలు డాక్టరు,2. ఎముకల డాక్టరు,3. ఎమ్మెస్ డాక్టర్,4. ఎండి డాక్టర్,5. ఈ ఎన్ టి డాక్టర్,6. కంటి డాక్టర్, మరియు స్టాప్ నర్సులు -3 అవసరం ఉన్నదని తెలిపారు . అలాగే ఆసుపత్రి అభివృద్ధి కోసం, మన ఎమ్మెల్యే శ్రీమతి శిరీష దేవి చొరవతో నిధులను మంజూరు చేసే విషయంలో కమిటీ మెంబర్స్ గా మా వంతు కృషి ఉంటుందని, త్వరలోనే 100 పడకల ఆసుపత్రి అవ్వబోతుందని ఈ సందర్భంగా కమిటీ తెలిపారు. సూపర్నెంట్ డాక్టర్ కోటి రెడ్డి కమిటీ సభ్యులు సిబ్బంది పాల్గొన్నారు.

## బాసర ఐఐఐటీలో సీటు సాధించిన లోహిత

**టి మీడియా , జులై 5, పినపాక ప్రతినిధి:**



అశ్వాపురం మండల పరిధిలోని మల్లెల మడుగు జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో 10వ తరగతి ప్రథమ ర్యాంకు సాధించిన యంగళ లోహిత బాసర ఐఐఐటి లో సీటు సాధించింది. విద్యార్థిని సీటు సాధించడం పట్ల ఎస్ఎంసి కోఆప్షన్ సభ్యులు కమటం వెంకన్న, సింగం శ్రీధర్, ప్రధానోపాధ్యాయుడు, కొండవీటి గోపి వరప్రసాద్, పాఠశాల సిబ్బంది లోహితకు శుభాకాంక్షలు తెలిపారు. మొండికుంట మాజీ సర్పంచ్ మర్రి మల్లారెడ్డి ఆధ్వర్యంలో శనివారం మొండికుంట లోని రామాలయంలో లోహితను శాలువాతో ఘనంగా సన్మానించారు. సన్మాన కార్యక్రమంలో ఆలయ కమిటీ సభ్యులు, గ్రామస్తులు, మహిళలు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.